స్వర్ణ భారత జ్యోతి దినపత్రిక

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | ఎడిటర్ - జగన్ గౌడ్ | సంపుటి : 4 | సంచిక : 257 | ఆదివారం, నవంబరు 30, 2025 | పేజీలు - 4 | వెల : 5/-



## విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
వెలువడుతున్న భారత జ్యోతి దినపత్రికలో
బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు
జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను,
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

ఫోన్ నంబర్ 94948 05788


# తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డు కాంగ్రెస్సే

- తెలంగాణకు ప్రధాన విఘాతశక్తిగా కేటీఆర్ విమర్శ
- బీఆర్ఎస్ దీక్షా దివస్ కార్యక్రమంలో కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్
- "ఉద్యమ రక్తంతో ముద్దాడినచరిత్ర కాంగ్రెస్సుదే" అంటూ మండిపాటు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ దాడులే జరుగుతున్నాయన్న ఆరోపణ
- దిల్లీ-గుజరాత్ శక్తులకు వశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం అని వ్యాఖ్య
- తెలంగాణ సిద్ధాంతాన్ని మళ్లీ బలోపేతం చేస్తామని హామీ



హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డుగా నిలిచిన శక్తి ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్‌నేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ఆకాంక్షలను ముంచెత్తిన పార్టీగా కాంగ్రెస్‌ను ముద్ర వేశారు. ఉద్యమ కాలంలో తెలంగాణ యువత, విద్యార్థుల ప్రాణాలు బలయ్యేలా రాజకీయ ప్రయోజనాలు చూసిన పార్టీ కాంగ్రెస్‌నేనని కేటీఆర్ ఆరోపించారు. ఉద్యమ నాయకత్వాన్ని అణచివేయడానికి ఆ పార్టీ అనేక వేషాలేసిందని అన్నారు. ఉద్యమ కాలంలోని పాత్ర ఏమిటో కూడా స్పష్టత లేని కొంతమంది నేతలు ఈరోజు ఉద్యమ పురాణాలు చెబుతున్నారనడం ఆయన వ్యాఖ్య. రాష్ట్ర జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకుని ప్రణాళికాబద్ధంగా అపప్రధలు సృష్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జలాల ప్రవాహం నిలిచిపోవడానికి విపక్షాలే కారణమని, ప్రజా ప్రయోజనం కంటే రాజకీయ లాభాలు మించి కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్న పాలన పూర్తిగా బాహ్య శక్తుల ఆధిపత్యంలో ఉందన్నారు. నెలలో ఎన్నోసార్లు ఢిల్లీ ధవళభవనాలు తిరిగొచ్చే నాయకత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టలేదని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో

(మిగతా 2వ పేజీలో)



### భవిష్యత్ విద్యుత్ అవసరాలే
# కొత్త ప్రాజెక్టుల లక్ష్యం
### : డిప్యూటీ సీఎం భట్టి

- విద్యుత్‌పై విపక్షాల ఆరోపణలు ఆధారరాహిత్యం
- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యానికి శక్తి రంగమే మూలస్తంభం
- 2034-35 నాటికే భారీ డిమాండ్-లోటు ఉద్భతం అవనున్నదని అంచనా
- థర్మల్ ఆధారాన్ని పెంచకపోతే గ్రిడ్ ప్రమాదంలో పడే అవకాశం
- సంప్రదాయేతర ఇంధన ప్రణాళికల్లో పూర్వ ప్రభుత్వ నిర్లక్ష్యం
- పారదర్శక టెండర్లతోనే కొత్త థర్మల్ యూనిట్లు ప్రారంభం
- విరుద్ధ ప్రచారం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే

హైదరాబాద్, నవంబర్ 29: రాష్ట్ర విద్యుత్ రంగంలో కొత్త ప్రాజెక్టులు కేవలం భవిష్యత్ అవసరాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయాలేనని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వేల కోట్ల అవినీతి కోసం విద్యుత్ యూనిట్లు ప్రణాళికలో పెట్టారన్న బీఆర్ఎస్ ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని ఆయన తేల్చిచెప్పారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవర్‌పాయింట్‌తో వివరాలు వెల్లడించారు. "2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల అంతర్జాతీయ ప్రమాణాల జీడీపీ స్థాయికి తీసుకెళ్లాలంటే శక్తి రంగం స్థిరంగా, నిరంతరాయంగా ఉండాలి" అని భట్టి పేర్కొన్నారు. ప్రస్తుతం తలసరి విద్యుత్ వినియోగం 2,349 యూనిట్లు కాగా, అమెరికా, జపాన్, చైనా వంటి దేశాలతో సమానస్థాయికి చేరడమే లక్ష్యమని చెప్పారు. సీఈఏ అంచనాల ప్రకారం రాష్ట్ర విద్యుత్ డిమాండ్ ప్రతి సంవత్సరం వేగంగా పెరుగుతుందని

(మిగతా 2వ పేజీలో)

# విద్యుత్ గణాంకాల్లో గందరగోళం

### ::: డిప్యూటీ సీఎంపై హరీశ్‌రావు విమర్శలు

- విద్యుత్ శాఖ డేటాపై భట్టి విక్రమార్క తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ ఆరోపణ
- శ్వేతపత్రం-క్లీన్ అండ్ గ్రీన్ పాలసీలో గణాంకాలు విరుద్ధంగా ఉన్నట్టు ఆరోచన
- సోలార్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీపై ప్రభుత్వ లెక్కల్లో స్పష్టత లేకపోవడంపై ప్రశ్నలు




హైదరాబాద్, నవంబర్ 29: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖపై చేసిన ప్రజంటేషన్‌లో గణాంకాలు పరస్పర విరుద్ధంగా ఉండడం, వాస్తవాలకు దూరంగా ఉండడం ఆందోళన కలిగించే విషయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు విమర్శించారు. రెండు సంవత్సరాలుగా శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ వివరాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం

(మిగతా 2వ పేజీలో)

## జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది: టీపీసీసీ చీఫ్



- యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్
- యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సూచన
- కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు ఉంటాయని వ్యాఖ్య



### బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన..
## రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

- నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం
- వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళనలు
- ప్రయాణికుల ఫిర్యాదులతో స్పందించిన మానవ హక్కుల కమిషన్

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. ముగిసిన మొదటి విడత నామినేషన్లు

- ఈరోజు సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు




# ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒకటే: కిషన్‌రెడ్డి


### ప్రజాతీర్పును వక్రీకరించే ప్రయత్నాల్లో 2 పార్టీల ఔత్సాహ్యం సమానమని ఆరోపణ

- బీసీల హక్కులను కాంగ్రెస్-బీఆర్ఎస్ ఇద్దరూ దెబ్బతీశారని కేంద్రమంత్రి వ్యాఖ్య
- బిహార్‌ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ చేసిన రిజర్వేషన్ వాగ్దానాలు అమలుకాలేదన్న విమర్శ
- బీసీ జనాభా లెక్కలు మార్చి అన్యాయం చేసినవారికి మాట్లాడే హక్కులేదని ఫైర్
- గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ ఎదిరిస్తుందని స్పష్టం
- త్వరలో ప్రధాని మోదీ వరంగల్ పర్యటనకు వస్తారని సంకేతాలు
- ఫిరాయింపులకు ప్రోత్సాహమే రెండు పార్టీల ధోరణి



వరంగల్ : పార్టీ మార్పులను ప్రోత్సహించి ప్రజా అభిమతాన్ని కాలరాస్తున్న విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే తీరు అవలం బిస్తున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మండిపడ్డారు. వరంగల్ పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయను "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను

(మిగతా 2వ పేజీలో)



# అధిష్ఠానం మాటే మా నిర్ణయం

### ::: సిద్ధరామయ్య-డీకే ఐక్య ప్రకటన

- సీఎం, డిప్యూటీ సిఎం భేటీతో నాయకత్వ వివాదానికి ముగింపు సంకేతాలు
- హైకమాండ్ నిర్ణయానికి ఇద్దరూ కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ
- వచ్చే ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ
- బీజేపీ-జేడీఎస్ ఆరోపణలు రాజకీయ ప్రజ్ఞాపూర్వకమని విమర్శ

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..

# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**ఈరోజు సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**




తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది

**యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్**

**యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సూచన**

**కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు ఉంటాయని వ్యాఖ్య**



జంపింగ్ పాలిటిక్స్‌తో (ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి) కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లను ఎంతగానో అభిమానిస్తారని ఆయన తెలిపారు. యువతకు మరింత మంచి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో యువతకు ఉన్నత పదవులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన.. రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

**నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం**

**వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళనలు**

**ప్రయాణికుల ఫిర్యాదులతో స్పందించిన మానవ హక్కుల కమిషన్**



దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్చార్సీ) రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసింది. వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న ట్రావెల్ ఏజెన్సీల పట్ల కఠినంగా వ్యవహరించాలని, రూల్స్‌కు అనుగుణంగా లేని బస్సులను పక్కన పెట్టాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదంతో పాటు దేశవ్యాప్తంగా పలుచోట్ల రన్నింగ్ బస్సుల్లో మంటలు ఎగిసిపడి ప్రయాణికులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ప్రైవేటు బస్సుల్లో భద్రతపై జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేసింది. దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల్లో సగానికి పైగా ఏసీ బస్సులే. బస్సు లోపలి భాగం ఇరుకుగా ఉండడంతో ప్రమాదం జరిగినపుడు వెంటనే బయటపడే అవకాశం తక్కువ. బస్సుల కండిషన్ పై తనిఖీల విషయంలో ట్రావెల్స్ కంపెనీలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతీ బస్సులోనూ అగ్ని ప్రమాదాలను నియంత్రించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో చాలావరకు ఇలాంటి వ్యవస్థ ఏదీ లేదు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం

**కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం**



నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాం టీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శు క్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్ లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరి న్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధి కారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సం ఘాలకే అప్పగించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వం ్లోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చా రు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాం టీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒకటే: కిషన్‌రెడ్డి

దళంలోకి లాగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పద్ధతిని అనుసరిస్తోంది" అని వ్యాఖ్యానించారు. తమ పార్టీలో చేరాలనుకున్నవారిని మాత్రం రాజీనామా చేసినప్పుడే అంగీకరించామని స్పష్టం చేశారు. బిహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ 42% రిజర్వేషన్ల వాగ్దానం చేసి, అమల్లో మాత్రం బీసీలకు నష్టం జరిగేలా చర్యలు తీసుకుందని విమర్శించారు. అలాగే బీసీ జనాభాను తక్కువగా చూపి న్యాయాన్ని వక్రీకరించిన బీఆర్ఎస్ ఇప్పుడు రిజర్వేషన్లపై మాట్లాడటం మరింత ఆశ్చర్యకరమని అన్నారు. "ముస్లింలు పోటీ చేయగల కోటాలను బీసీలకు కేటాయించినట్టుగా చూపించడం వల్ల అసలు బీసీలకు లాభం చేరడం లేదు" అని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి వందే భారత్‌లో వరంగల్ చేరుకున్న కిషన్‌రెడ్డి స్టేషన్ పనులను పరిశీలించి 'చాయ్ పే చర్చ' నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించారు. గ్రేటర్ వరంగల్‌ను విభజించటం, పారిశ్రామిక వాడలను తరలించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రజలను నష్టపరుస్తాయన్నారు. "హిల్ట్ పి వంటి వ్యవహారాల వెనుకున్న అవినీతిని వెలుగులోకి తీసుకురావడంలో బీజేపీ పోరాటం కొనసాగుతుంది" అని తెలిపారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి, టెక్స్‌టైల్ పార్క్ పురోగతి, కాజీపేట యూనిట్ నిర్మాణం వేగవంతం అవుతున్నాయని వివరించిన ఆయన, మామునూరు విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. "టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్టులో భూమిపూజ చేయేందుకు త్వరలోనే ప్రధాని మోదీ వస్తారు" అని కిషన్‌రెడ్డి ప్రకటించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల కోట్ల ఎంఎస్‌పీ చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ సీజన్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను 123కి పెంచినట్లు వెల్లడించారు.

# తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డు కాంగ్రెస్సే

రాష్ట్ర ప్రయోజనాలను రక్షించే నేత ఒక్కరైనా కనిపించడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడటానికి బీఆర్ఎస్ మళ్లీ పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసిందని, త్వరలో గులాబీ జెండా తిరిగి అధికారంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి ప్రతిష్ఠను నిలబెట్టడం తమ పార్టీ బాధ్యత అని చెప్పారు. దీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షకు సంబంధించిన అరుదైన ఫొటోలను ప్రదర్శించారు. ఉద్యమం నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన కీలక ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో చూపించారు. అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కేసీఆర్ ఉద్యమ చరిత్రపై తయారు చేసిన డాక్యుమెంటరీని కేటీఆర్ విడుదల చేశారు.

### భవిష్యత్ విద్యుత్ అవసరాలే కొత్త ప్రాజెక్టుల లక్ష్యం

భట్టి వెల్లడించారు. 2025–26లోనే 7,163 మెగావాట్ల లోటు ఉంటుందని, 2034–35 నాటికి ఇది 60–85 వేల మెగావాట్ల వరకు పెరిగే అవకాశముందని తెలిపారు. డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సాగునీటి అవసరాలు పెరిగే కొద్దీ డిమాండ్ మరింత ఉద్ధృతమవుతుందని చెప్పారు. సౌర, పవన, స్టోరేజ్ రంగాల్లో గత ప్రభుత్వంలో సమగ్ర ప్రణాళికలు లేకపోవడంతో రాష్ట్రం వెనుకబడిందని విమర్శించారు. సంప్రదాయేతర విద్యుత్‌లో ఉన్న లోటు 2035 నాటికి ఐదున్నర లక్షల యూనిట్లకు చేరవచ్చని తెలిపారు. అలాగే, "థర్మల్ ఉత్పత్తిని పెంచకపోతే గ్రిడ్ స్థిరత్వం దెబ్బతింటుంది. ఒకసారి గ్రిడ్ కుప్పకూలితే రోజుకి రూ.1,500–2,000 కోట్ల నష్టం తప్పదు" అని హెచ్చరించారు. రామగుండం కొత్త యూనిట్, మక్తల్ వద్ద ప్రతిపాదిత ప్లాంట్లపై ప్రభుత్వం ఇప్పటికే ఆలోచనలు ప్రారంభించిందని భట్టి తెలిపారు. థర్మల్ యూనిట్ల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచి అత్యల్ప ధరల్లోనే పనులు అప్పగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### విద్యుత్ గణాంకాల్లో గందరగోళం

ఇదే మొదటిసారి కాదని ఎద్దేవా చేశారు. 2023లో సోలార్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీని శ్వేతపత్రంలో 6,123 మెగావాట్లుగా చూపించారు. అయితే డిప్యూటీ సీఎం పీపీపీటీలో 2025 నాటికి అది 5,415 మెగావాట్లుగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. "ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ తగ్గిపోవడం సాధ్యమేనా? గణాంకాలు రూపొందించినవారు ఒక దానితో మరొకటి సరిపోల్చి చూశారా?" అంటూ ఆయన ప్రశ్నించారు. అలాగే, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీల్లో కూడా 26,212 మెగావాట్ల ప్రస్తుత కెపాసిటీ, 2029%–%30 లక్ష్యంగా 49,104 మెగావాట్లు చూపుతున్నా, కేబినెట్ తాజా నిర్ణయాలు మాత్రం పాలసీకి విరుద్ధంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, మరోవైపు 2,400 మెగావాట్ల థర్మల్ యూనిట్ల నిర్మాణాన్ని అత్యవసరంగా ప్రకటించడం సందేహాస్పదమని హరీశ్రావు వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులపై రూ.50,000 కోట్ల వ్యయం అంచనా. ఇందులో 30–40% కమీషన్లే ఉద్దేశమా?" అని కూడా ఆరోపించారు. మక్తల్‌లో ప్రతిపాదించిన థర్మల్ యూనిట్‌పై మంత్రి శ్రీధర్‌బాబు ఒక్కోసారి ఒక్కో రకం వివరణ ఇస్తున్నారని, రామగుండం ఖర్చులపై కూడా కేబినెట్‌లో చెప్పినది – ఇప్పుడు చెబుతున్నది పరస్పర విరుద్ధమని అన్నారు. మెగావాట్‌కు రూ.14 కోట్లు ఖర్చు అవుతుందని ముందుగా చెప్పి, ఇప్పుడు "డీపీఆర్ ఇంకా కాలేదు" అని వెనక్కి తగ్గడం బాధ్యతా రాహిత్యమని విమర్శించారు. "అధికారులు ఇచ్చిన వివరాలను చదవడమే తప్ప, వాటిని పరిశీలించి ప్రజలకు సరైన సమాచారం ఇవ్వాలనే బాధ్యత మంత్రుల్లో కనిపించడం లేదు" అని అన్నారు. మహిళా సంఘాలకు 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు అప్పగిస్తామన్న ప్రకటనలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# అధిష్ఠానం మాటే మా నిర్ణయం

**::: సిద్ధరామయ్య-డీకే ఐక్య ప్రకటన**

**సీఎం, డిప్యూటీ సిఎం భేటీతో నాయకత్వ వివాదానికి ముగింపు సంకేతాలు**

**హైకమాండ్ నిర్ణయానికి ఇద్దరూ కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ**

**వచ్చే ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ**

**బీజేపీ-జేడీఎస్ ఆరోపణలు రాజకీయ ప్రజ్ఞాపూర్వకమని విమర్శ**

బెంగళూరు : బెంగళూరులో నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మరియు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అల్పాహార భేటీ అనంతరం ఒకే తీరు ప్రదర్శించారు. నాయకత్వ మార్పు చర్చను శాంతపరిచే ప్రయత్నంగా ఇద్దరు నేతలు కలిసి మీడియా ఎదుట నిలిచి, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికే తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సీఎం అధికారిక నివాసం కావేరిలో జరిగిన ఈ భేటీతో నెల రోజులుగా కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడుతుందని ఇద్దరూ సూచించారు. "మా ఇద్దరి మధ్య విభేదాలు లేవు, గతంలో కలిసి పనిచేశాం, ఇకముందూ అలాగే ముందుకు సాగుతాం," అని సిద్ధరామయ్య తెలిపారు. భవిష్యత్ ఎన్నికలపై, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనే వ్యూహాలపై ముఖ్యమైన చర్చ జరిగినట్లు ఆయన వివరించారు. "అవిశ్వాస తీర్మానం గురించి కథనాలు వినిపిస్తున్నాయి. కానీ మా బలం 140. ప్రతిపక్షాలు కలిసినా సంఖ్య అంతకుమించి రాదు. అందువల్ల ఆ అంశం నిలదొక్కుకోదు," అని అన్నారు. డీకే శివకుమార్ కూడా సిఎం చేసిన ప్రతి వ్యాఖ్యకు మద్దతు ప్రకటించారు. "నాయకత్వంపై అధిష్ఠానం ఏ నిర్ణయించినా అదే అమలు. పార్టీ పెద్దలు సూచించినంతవరకు నేను వేచి ఉన్నాను. ఇంకా ఎప్పుడైనా వెళ్లమంటే వెళ్తాను," అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, మున్ముందు సీఎం సిద్ధరామయ్య కూడా తన నివాసానికి భోజనానికి వస్తారని తెలిపారు. వర్గ రాజకీయాలపై వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, "మా ఇద్దరి మధ్య విభేదాల్లేవు. మేం కాంగ్రెస్ వర్గం ౧ అంతే. క్రమశిక్షణ మా పార్టీ బలం," అని డీకే అన్నారు. హైకమాండ్ సూచనలతో జరిగిన ఈ భేటీలో గత ఒప్పందం, నాయకత్వ మార్పు సమయం, మంత్రివర్గ విస్తరణ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అగ్రనేతల సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఖర్గే–రాహుల్ చర్చల అనంతరం, ఆదివారం సోనియా గాంధీ సమక్షంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి.

# భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






ఖమ్మం, నవంబర్ -29: భారత జ్యోతి : ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ఫ్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబర్ -29, భారత జ్యోతి : ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. ప్రచురణార్థం 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు.... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు**

**నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా



24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రేకింగ్ న్యూస్

## చింతపల్లి మండలం పాలెం తండాలో దారుణహత్య



**4 రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన ఉదంతం**

**అక్రమ సంబంధం నేపథ్యంలో హత్య**

**చంపి ఊరు పక్క బావిలో పడవేసిన నిందితుడు**

**మృతురాలు భర్త శ్రీను ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

**విచారణ చేయగా హత్య చేసినట్లుగా ఒప్పుకున్నట్లు తెలుస్తుంది**

మర్రిగూడ నవంబర్ 29 భారత జ్యోతి : చింతపల్లి మండలం పాలెం తండాలో ఘటన సభావత్ జ్యోతి (30) పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & అర్డర్

ఖమ్మం నవంబర్ 29, భారత జ్యోతి : గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా&అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.





## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి పడిపూజ

మర్రిగూడ నవంబర్ 29 భారత జ్యోతి : మర్రిగూడ గ్రామపంచాయతీ లో గల తూర్పు తండాలో ఆంజనేయ స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భజనలతో ప్రాంతాన్ని అత్యధిమీక వాతావరణంలో ముంచెత్తారు. స్వామివారి నామస్మరణతో కంద ప్రాంతంలో వీధులు మారుమోగి, భక్తుల అడుగులతో ప్రాంతం ఉత్సవ శోభను సంతరించుకుంది. స్వాముల బృందం ఆంజనేయ స్వామి సంకీర్తనాలతో స్వామివారికి ఘనంగా పడిపూజ గురుస్వామితో నిర్వహించారు. ఈ పూజలో ఆంజనేయ స్వామి భక్తులతో పాటు అయ్యప్ప స్వాములు, శివ స్వాములు పాల్గొని స్వామివారి శరణాలతో పూజను నిర్వహించారు. పూజ అనంతరం స్వాములకు అన్నదాన ప్రభు ఆంబోతు భీమ్జీ నాయక్, రాంజీ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి గురుస్వాములు, అయ్యప్ప స్వామి గురుస్వాములు, పెద్ద ఎత్తున స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఈ ఊరికి మేమే రాజు



మర్రిగూడ నవంబర్ 29 భారత జ్యోతి : గ్రామాల్లో కుక్కల బెరద సామాన్యులకు తప్పట్లేదు. ఏ వీధి చూసినా ఏ రోడ్డున చూసిన గుంపులు గుంపులుగా గ్రామ సింహాలు సంచరిస్తున్నాయి. సామాన్యులు బయట తిరగాలంటే గజగజ ఓనికి పోతున్నారు. ఈ మధ్యకాలంలో గ్రామంలో అనేకమంది కుక్క కాటుకు గురయ్యారు. దయచేసి అధికారులు వెంటనే దీనిపై స్పందించి కుక్కల దాడుల నుంచి విముక్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ ప్రజలు అనేకమార్లు ఈ సమస్యపై మొరపెట్టుకున్న అధికారులు ఏమాత్రం చొరవ చూపట్లేదు. ఇకనైనా ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి పాఠశాలకు 5 స్టార్ రేటింగ్

మర్రిగూడ నవంబర్ 29 భారత జ్యోతి : మండలంలోని దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ 2025 -2026 సంవత్సరంలో 5 స్టార్ రేటింగ్ దక్కిందని ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం తెలిపారు. స్వచ్ఛంత హరిత లక్ష్యం సాధనలో దేశంలోని పాఠశాలల అభివృద్ధి ఎలా ఉందనే విషయం తెలుసుకునేందుకు కేంద్ర విద్యా అక్షరాస్యత శాఖ స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరా పేర్కొన్నారు.



## అయ్యప్ప భజనలతో అల్లిపురం క్షేత్రం సందడి

ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిపాదించిన భవిష్యత్ ఆలయ స్థలంలో భక్తి ఘనత ఉట్టిపడింది. దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, గానం-భజనలతో ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తారు. వెంకటేశ్వర స్వామి నామస్మరణతో అక్కడి గుట్టలు, పొలాలు, వీధులు మారుమోగి, భక్తుల అడుగులతో ప్రాంతం ఉత్సవ శోభను సంతరించుకుంది. స్వాముల బృందం గణపతిపూజతో ప్రారంభించిన కార్యక్రమంలో హరినామసంకీర్తనలు, అయ్యప్ప పాటలు, దీక్షాధర్మాలపై ఉపన్యాసాలు నిర్వహించారు. భజన మండలి సభ్యులు 'గోవింద గోవింద', 'శరణం అయ్యప్ప' నినాదాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. పలువురు స్థానికులు కూడా కార్యక్రమానికి చేరి స్వాములకు అన్నదాన సేవ చేశారు. ఈ వేడుకలో రావూరి సైదుబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, పత్తిపాటి వీరయ్య, సామినేని రాంబాబు, సామినేని సైదులు, మొర్రి మేకల కోటయ్య, కొండయ్య, ముత్తయ్య, నెల్లూరు కోటేశ్వరరావు, మాదినేని సతీష్, శ్రీను తదితర అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 160 వారం అన్నదానం

భారతజ్యోతి, శేరిలింగంపల్లి: హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజానికి తనవంతుగా ఎంతో కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానిక ప్రజలు కొనియాడారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 160వ వారం అన్న ప్రసాదాన్ని స్థానికులతో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్బంగా కొండా విజయ్ మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చాలా అరుదుగా జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హెూప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్న హెూప్ ఫౌండేషన్ చైర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈతోడు గ్రామ రాజకీయం టీడీపీలో తారస్థాయికి చేరిన వర్గపోరు




**తనకల్లు నవంబర్ 29(భారతజ్యోతి) :** తనకల్లు మండలంలోని ఈతోడు గ్రామ పంచాయతీలో గత సంవత్సర కాలం నుంచి రాజకీయం టిడిపి వర్సెస్ టిడిపిగా మారిందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.ముఖ్యంగా గ్రామంలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామ ప్రజలందరూ బీసీ,ఎస్సి,ఎస్టీ ప్రజలు ఏకతాటిపై నిలబడి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించడం జరిగింది. కానీ గ్రామంలో టీడీపీ సీనియర్లను పక్కనపెట్టి మేము చెప్పిందే రాజకీయం,మేం చెప్తేనే మండల నాయకులు వింటారు,అనే దృఢ సంకల్పంతో కొంతమంది యువ నాయకులు రాజకీయ మలుపులో భాగంగా గ్రామ పంచాయతీలో ఏదైనా సమస్య జరిగిన,లేక ఇంకో ఏదైనా ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పథకాలు గాని ఒకే కమ్యూనిటీకి చెందిన వారికే లభిస్తుందడంతో మిగతా వర్గాల వారు తీవ్ర నిరాశ గురువుతున్నట్లు సమాచారం, అదేవిధంగా మిగతా చిన్నా కులస్తులైన బీసీ సోదరులకు ఏదైనా 2018లో అప్పటి ఇన్చార్జ్ అయినటువంటి ఎమ్మెల్యే కందికుంట దయతో వచ్చినటువంటి పోస్టులను కూడా వాళ్ల మీద ఏదో ఒక దుష్ప్రచారం చేసి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి ఇది కూడా మాకే కావాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం,గ్రామ ప్రజలు గ్రామంలో ఒకే కమ్యూనిటీ ఉందా,ఇంక మిగతా వేరే కులస్తులు లేరా పార్టీకి కష్టపడిన వారు లేరా ఎందుకు ఇలా చేస్తున్నారు అని అడిగితే దానికి సమాధానం చెప్పే మండల నాయకులు ఎవరూ లేరు,అని సమాధానం.దీనంతటికీ కారణం కూడా మండలంలోని ఒక్క ప్రముఖ పాత్రికేయుడు ఈతోడు గ్రామ రాజకీయాన్ని తలకిందలు చేస్తున్నట్లు గ్రామ ప్రజలు అక్కడ అక్కడ బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం.ఏది ఏమైనా నియోజకవర్గ ఎమ్మెల్యే పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగరవేయాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నప్పటికీ ఈతోడు గ్రామంలో మాత్రం నువ్వా,నేనా అన్నట్లు టిడిపి పరిస్థితి దయనీయంగా మారుతున్నట్లు సమాచారం,గ్రామ పరిస్థితిని గమనించి మండల సీనియర్ నాయకులు వర్గ పోరును నియంత్రిస్తే తప్ప స్థానిక సంస్థల్లో ఈతోడు గ్రామం టీడీపీ పార్టీకి పూర్వ వైభవం సాధించడం ఆసాధ్యమని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

# డాక్టర్ కూరపాటి వైద్య, సామాజిక సేవలు విశ్వవ్యాప్తం కావాలి

**హ్యాపీ బర్త్ డే టు వైద్యరత్న అవార్డీ డాక్టర్ కూరపాటి జీ..**
**నవజాత శిశువు, చిన్నారులు, తలసీమియ**
**బాధితుల ప్రాణదాత ఐకాన్ డాక్టర్ కూరపాటి..**
**డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కు జన్మదిన శుభాకాంక్షలు**



**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** నవజాత శిశువులు, అనారోగ్య చిన్నారులు, రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలకు నిజమైన జీవనదాతగా నిలుస్తున్న వైద్య రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ ఎగిసిపడింది. ఆయన్ను సన్మానిస్తూ "హ్యాపీ బర్త్ డే టు డాక్టర్ కూరపాటి" అంటూ సోషల్ మీడియా, వైద్య వర్గాలు, ప్రజా వర్గాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు, అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి కూడాను అభిమానులు, వైద్యం పొందిన చిన్నారుల కుటుంబ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు పెడియాట్రిక్ నిపుణులు జన్మదిన శుభాకాంక్షలను పంపిస్తూ డాక్టర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టులు జానీ పాషా, టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, తలసీమియా బాధితుల కోసం బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ప్రాణాలను కాపాడుతూ, మరోవైపు చిన్నారి ఆరోగ్యానికి జీవన శక్తిగా నిలుస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ నిజమైన హెల్త్ హీరో. వైద్య రత్న అవార్డు ఆయనకు లభించడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం. సెలవు రోజులలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా పెడియాట్రిక్ వైద్యులకు ప్రేరణగా నిలవాలనే మా ఆకాంక్ష అని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది చిన్నారులకు జీవదాతగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# త్రివేణిలో ఘనంగా ప్రొఫెషనల్ డే




**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** శనివారం త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

**::: మంత్రి తుమ్మల జోక్యం చేసుకోవాలి**




**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తున్న సిపిఎం పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు లు కోరారు. శుక్రవారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ పార్క్ నుండి ఎఫ్సీఐ గుట్ట మీద నుండి ప్రకాష్ నగర్ శ్రీనివాస్ నగర్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస రావులు మాట్లాడుతూ 17,27,28,29,30 వ డివిజన్ల లో రోడ్డు విస్తరణలో భాగంగా చాలామంది నిరుపేదల ఇండ్లు తీసివేస్తామని చెప్పి తొలగిస్తామని చెప్పి స్థానిక కార్పొరేటర్లు మరియు కాంట్రాక్టర్లు ప్రజలను భయాందోళన గురి చేస్తున్నారు అని ఆరోపించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులతో పాదయాత్ర ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ నిర్వహిస్తుంటే పోలీసులు సిపిఎం నాయకులు ప్రజలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు అని విమర్శించారు అరెస్టు చేసిన వారిలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, యర్రా రంజిత్, సారంగి పాపారావు మరియు బాధితులను కూడా అరెస్టు చేయడం దుర్మార్గం అని ఆరోపించారు జరిగింది. 29వ డివిజన్లో రోడ్డు విస్తరణలో భాగంగా అక్కడ నివాసముంటున్న ఒక 20 కుటుంబాలను ఇల్లు అడ్డుగా వస్తున్నాయి అని చెప్పి రోడ్డును సక్రమంగా వేయకుండా వంకరలు తిప్పి ఆ పేద ప్రజల లెట్రిన్ బాత్రూంలు కూలగొట్టడం జరిగింది అని విమర్శించారు ప్రజలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్డు ఎంత వెడల్పు వస్తుందో చెప్పకుండా నిర్ధారణ చేయకుండా కార్పొరేటర్లు ఇష్టానుసారంగా వాళ్లకు ఇష్టం వచ్చిన చోట రోడ్డును ఎటువైపు మల్లాలంటే అటువైపు మలుచుకుంటూ వెళ్తా ఉన్నారు అని తెలిపారు .కచ్చితంగా అధికారులు ప్లాన్ ప్రకారం కాకుండా 80 అడుగులు అని ఒకసారి, మరోసారి 70 అడుగులు అని ప్రజలను భయాందోళన గురిచేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా రోడ్డును వేయాలని కోరారు. నగరంలో ప్రధానమైన రోడ్లు వెడల్పు చేయకుండా ట్రాఫిక్ లేని అనుబంధ రహదారులను విస్తరణ చేయడం ఎవరికి లాభం అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ ల లాభాలు కోసం రహదారులు విస్తరణ చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్య విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమిషనర్, మేయర్ వెంటనే స్పందించి స్థానిక ప్రజలతో చర్చించాలని డిమాండ్ చేశారు. రహదారి విస్తరణ నిలుపుదల చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. శనివారం ఈ సమస్య పై కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఐ 31 కార్యదర్శి నూనె .శశిధర్, భూక్య రవీందర్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజెనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం 31 డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి,షేక్ సైదులు, షేక్ హిమామ్,యర్రా. రంజిత్, సారంగి పాపారావు, రంగు హనుమంతా చారి, నాయిని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో శ్రీదేవి

**మర్రిగూడ నవంబర్ 29 భారతజ్యోతి :** మర్రిగూడ, ఎర్రగండ్లపల్లి లో పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ శ్రీదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిటర్నింగ్ అధికారిని నామినేషన్ల ప్రక్రియ, వివరాలను ఆర్డిఓ శ్రీదేవి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు

**చాంద్రాయణగుట్ట, భారతజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు పరచకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచకుండా స్థానిక ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ శుక్రవారం గౌలిపురా చౌరస్తాలో బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షులు ఇ. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు జె. నిరంజన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ఏకపక్ష వైఖరితో బీసీలను మోసం చేస్తుందని తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఇదే విధానం కొనసాగితే రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా పార్టీ వైఖరి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మోకాల వెంకటేశ్, సిహెచ్. రూప్ రాజ్, గౌలీకర్ ధీరజ్లాల్, కౌడి సురేందర్, జమాల్పూర్ చంద్రశేఖర్, దశరథ లక్ష్మీ. జి. రఘు కాంత్, పి.రాజేశ్వర్, కె.రాజ్ కుమార్, కె.ప్రేమ్రాజ్, బి. రమేశ్ యాదవ్, జమాల్పూర్ అశోక్, సిహెచ్. నర్సింగ్, వరుణ్ చారి, కె. శోభారాణి, గిరిధర్ రెడిడ, యోగి, ఆర్. ఈశ్వర్ యాదవ్. ఎస్. రవి, రాజు యాదవ్, జి.నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జైన్ పాఠశాల విద్యార్థి రేహాన్



**తనకల్లు నవంబర్ 29(భారత జ్యోతి) :** 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు రాజమహేంద్రవరం లో 23 నుండి26 వరకు అంబేద్కర్ భవన్ లో జరిగాయి ఈ పోటీలకు రాష్ట్రం నుండి 13 జిల్లాల నుండి వివిధ వయస్సు ఆధారంగా అనగా 14,17,19 విభాగాల లో బాల బాలికలకు పోటీలు జరిగాయి ఈ పోటీలలో అనంతపురం జిల్లా నుండి కదిరి జైన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో అండర్ 17,-74 కేజీల విభాగం లో రబ్బాన్ కాంశ్య పతకాన్ని ను,-82 కేజీల విభాగంలో రెహన్ బంగారు పతకాన్ని సాధించారు.ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలలో రాష్ట్ర స్థాయిలో బంగారు పథకం సాధించిన విద్యార్థి రేహాన్ జనవరి 2026 పూణేలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వర్,సి.ఓ.ఓ.సాగర్,ఉప ప్రధానోపాధ్యాయులు ఫారుక్ భాషా,చరిత,బాలాజీ,భాగ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాద్రి కరాటే మాస్టర్ షాకీర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షల ఎల్‌వోసీ మంజూరు పత్రం అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం, నవంబర్ 29, భారత జ్యోతి :** ఖమ్మం నగరంలోని ఖిల్లా బజార్ కు చెందిన మహమ్మద్ రజియా మూత్రపిండాల వ్యాధి అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు బాధితురాలి కుమార్తెకు.. శనివారం తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి ఎల్ఓసి మంజూరు పత్రం అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని.. వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మియా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో బలిదానాల ఫలితమే తెలంగాణ

## ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణాను అనుభవించేది ఎవరు..

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దీక్ష దివస్ .. ఖమ్మం సబ్ జైల్ దగ్గర ప్లకార్డులతో నినాదాలు



**ఖమ్మం నవంబర్ 29, భారత జ్యోతి :** ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణాలో ఉద్యమకారులకు దక్కింది శూన్యమేనని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష దివస్ కు 16 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. ప్రతీ ఏడాదిలాగానే ఈ సారికూడా శనివారం ఖమ్మం సబ్ జైల్ దగ్గర ప్ల కార్డులతో వినూత్నరీతిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో తెలంగాణ ఉద్యమంతో పాటు మలి తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొని, అనేక ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలు, బలిదానాలు ఉద్యమకారులు చేస్తే వారి శ్రమతో పండిన తెలంగాణ రాష్ట్రం ఫలాల లబ్ధి పొందింది కెసిఆర్ కుటుంబమేనని ఆరోపించారు. అనేక మంది ఉద్యమకారులు ఉద్యమాలు పోరాటాలు త్యాగాలు బలి దానాలతో తమ కుటుంబాన్ని, ఉద్యోగాలను, తమ భవిష్యత్తును ధారబోసి, ఆమరణ నిరాహార దీక్షలు తలపెట్టి, ప్రాణాలు అర్పిస్తే, ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చెందిందిదని అన్నారు. దీక్షా దివస్ పేరుతో కెసిఆర్ ను ఆకాశానికి ఎత్తుతున్నారని, అందుకు కేసిఆర్ కి ఎలాంటి అర్హత లే దని ఆరోపించారు. కెసిఆర్ దీక్ష లేకుంటే తెలంగాణ ప్రకటన లేదు.. అనటం, బిల్లులేదు, చట్టం లేదు, అనటం.. తెలంగాణ రాష్ట్రం సాధనలో అందరి కోసం ఒకడుగా నిలిచిన కెసిఆర్ అంటూ బుజకీర్తులు తగిలించడం హాస్యస్పదమని అన్నారు. 1969 దశకం లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రవీంద్రనాథ్ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష ద్వారా బలిదానం.. కెసిఆర్ దీక్ష ఎలాంటిదో అందరికీ తెలిసిందే, దీక్షలు ఎలా చేయాలో ఆ నాడు అమృతారావు, రవీంద్రనాథ్ యావత్ తెలంగాణ వాసులకు దిశా నిర్దేశం చేశారని అన్నారు. నేడు కెసిఆర్ దీక్షా దివస్ పేరుతో.. గత పది సంవత్సరాల పాటు అడ్డు, అదుపు లేకుండా చేసిన దోపిడీని దాచాలంటే కుదరదని గుర్తుచేశారు. అధికారం చెలాయించిన 10 ఏళ్లలో గుర్తుకు రాని దీక్షా దివస్, అధికారం పోగానే గుర్తుకు రావడం లోనే చిత్త శుద్ధి అర్ద మౌతుందని.., 10 సంవత్సరాల పాటు పాలించిన కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర సాధనకు పాటుపడిన అమరవీరులకు, వారి కుటుంబాలకు ఎంత మేలు చేశాడో... తెలంగాణ ఉద్యమ కార్యకర్తలను, నాయకులను అడిగితే తెలుస్తుని అన్నారు. తన పాలనలో కెసిఆర్ అన్ని వ్యవస్థలను వాడుకొని, ఆస్తులను కూడ బెట్టే కార్యక్రమాలు చేశారని, నేడు వారి కుటుంబ కలహాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్న కొందరు మాత్రం కెసిఆర్ ను పొగుడుతుండడం హాస్యస్పదమని అన్నారు. కెసిఆర్, కెసిఆర్ కుటుంబం వారి మంత్రులు, ఎమ్మెల్యేలు.. ఆఖరికి వారి కార్పొరేటర్లు సైతం ఏ విధంగా అక్రమ ఆర్జనకు తెగ బడ్డారో, ఎలా బెదిరింపులకు, దాడులకు దిగారో ఇప్పటికీ తెలంగాణ ప్రజానీకం మరచి పోలేకపోతుందని అన్నారు. సకలజనుల సమ్మెతో పాటు అనేక కార్యక్రమాలలో వెన్నుదన్నుగా నిలిచిన తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరులను, అమరవీరుల కుటుంబాలను విస్మరించి, తెలంగాణ ద్రోహులకు అందలం ఎక్కించినా తీరు తెన్నులు ఎవరు మరచి పోలేరని అన్నారు. కెసిఆర్ దీక్ష ఫలితమే తెలంగాణ అనడం యావత్ తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మ బలిదానాలు చేసిన కుటుంబాలకు అవమాన పరచడం మేనని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు తెలంగాణ ఉద్యమం అనేది లేకుంటే కెసిఆర్ అస్తిత్వమే లేదు. కెసిఆర్ కుటుంబానికి మనుగడే లేదని అన్నారు. ఏ ఆంధ్ర పాలకులు మన నీళ్లు నిధులు నియామకాలు దోచుకుంటున్నారని ప్రారంభించిన తెలంగాణ ఉద్యమం ఫలితాలు ఆ తెలంగాణ ద్రోహులకే అందజేసిన వ్యక్తి కెసిఆర్. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు కూడా జై తెలంగాణ అనని, అంటే జైలు పాలు చేసిన ద్రోహులకే తన స్వార్థం కోసం అందలం ఎక్కించిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు. మిగులు తెలంగాణను అప్పుల తెలంగాణ గా తీర్చి దిద్దిన ఘనత కెసిఆర్ దే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులు త్యాగాలు బలి దానాలు చేస్తే.. కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ తన కుమార్తె కవిత తన మేనల్లుడు హరీష్ లతోపాటు తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూర్చాడని ఆరోపించారు. ఈ ముసలి కన్నీరుతో.. మరోసారి ప్రజలకు మభ్య పెట్టలేరని, "వంట్లు రాని వాడు లెక్కలు నేర్పినట్టుగా" ఉంది. ఉద్యమానికి సంబంధంలేనటువంటి మహా నాయకులు గా చలామణి అవుతూ చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్ముకుంటున్నారని ఎద్దేవ చేశారు.

### కేసిఆర్ ను మించిపోయాడు..

కెసిఆర్ ను తలదన్నే వాడుగా నిజంగానే.. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి, కెసిఆర్ ను మించిపోతున్నాడని ఆరోపించారు. మాయమాటలు, మభ్య పెట్టడం, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించడంలో నిజంగానే కెసిఆర్ ను రేవంత్ రెడ్డి తలదన్నుతున్నాడు. సేమ్ టు సేమ్ ... నియంతృత్వంలో , అణచివేత లో , ప్రజాస్వామిక విధానాలను అపహాస్యం చేయడంలో .. రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ బాటలోనే ప్రయాణం చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రజలు నమ్ముకుంటే నెత్తిన పెట్టుకుంటారు.., నమ్మకం కోల్పోతే నేలకేసి బాదేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు సంరక్షణ కులు మాత్రమే వారేమీ జమీందారులు జాగీర్ దారులు కాదు.. తెలంగాణ వారి కుటుంబ వారసత్వ సంపద కాదని గుర్తు చేశారు. ఇది తెలంగాణ ప్రజలది. ఆ విషయం ను విస్మరించి, ఒక నియంతలా కెసిఆర్ పాలన సాగిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. తిరిగి అలాంటి నియంతృత్వం పోకడలకు పోవడం రేవంత్ రెడ్డి మూర?త్వమని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోవట మే కాకుండా ఆ అంశాన్ని కూడా ప్రస్తావించకపోవడం దుర్మార్గమని అన్నారు. కెసిఆర్ కు , బీ ఆర్ ఎస్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల వేళ రఘునాథపాలెం లో భారీ చేరికలు

**ఖమ్మం, నవంబర్ 29: భారత జ్యోతి :** శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి దాదాపు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పథకాల పట్ల ఆకర్షితులై లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది వారిలో ముఖ్య నాయకులు మంద వెంకటయ్య,బండారి కనకయ్య, మంద నరేష్,మేక రాం నారాయణ, ఈరోజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మనుకొండ రాధా కిషోర్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, తాతా రఘురాం గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు..

## హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగం డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్ఐ కవిత



**ఖమ్మం, నవంబర్, 29, భారత జ్యోతి :** హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వెంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

# అయ్యప్ప స్మరణలతో ఉప్పొంగిన ముస్తఫానగర్



## శ్రీదివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాపడి పూజ



**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** ఖమ్మం నగరం ముస్తాఫానగర్ ప్రాంతం శనివారం 'స్వామియో శరణం అయ్యప్ప, అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప' నామస్మరణలతో మారుమ్రోగింది. ఖమ్మం ముస్తాఫానగర్ కి చెందిన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపాకతిళ్ల నారాయణ నంబూద్రి చేత మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు వేలాధిగా తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిగిరీశుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ భాస్కర్ గురుస్వామి భజనా బృంధం పాడిన పాటలు భక్తులను తన్మయత్వంలోకి ముంచెత్తాయి. గుంటూరు కి చెందిన రాము భవాని స్వామి పలు దేవతామూర్తుల వేషధారణలతోఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. 41రోజులు అన్నదానానికి సహకరించిన అన్నదాతలకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ చిర్రా రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట మల్లికార్జున్,కృష్ణమూర్తి ,నిదిగొండ శేఖర్,కూరపాటి రవితేజ, సామినేని రవి,గురువేందర్, కిషన్,చెరుకూరి ఉపేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకై పదవిని త్యాగం చేసిన ఎస్సై



**నల్గొండ భారత జ్యోతి ప్రతినిధి :** పోలీస్ శాఖలు విధులు నిర్వహిస్తూ ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్న ఓ ఎస్ ఐ తన పదవికి త్యాగం చేసి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కోసం సిద్ధమైనాడు. స్వచ్ఛంద పదవి విరమణ చేసిన ఎస్సై పులి వెంకటేశ్వర్లు ఇంకా 5 నెలలు సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ పుట్టిన ఊరికి సేవ చేయడమే లక్ష్యంగా కోదాడ మండలం గుడిబండ గ్రామం నుండి పోటీకి సిద్ధమైన ఎస్సై వెంకటేశ్వర్లు.

## జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్ ఐఏఎస్ చిరంజీవులు, డా. విశారదన్ మహరాజ్ నేడు ఖమ్మం రాక



**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** ఖమ్మం ఖానాపురం హవెలి లింగనబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన నేడు (ఆదివారం) జరగబోవు బీసీ రిజర్వేషన్ల సదస్సు జయప్రదం కోరుతూ సమావేశం నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సుంకర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో బీసీలు ఎస్సీలు ఐక్యమై ఒక జేఏసీగా ఏర్పడి బహుజన రాజ్యాధికారం బీసీల రిజర్వేషన్ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది . ఆ సందర్భంలోనే ఖమ్మం జిల్లాలో 30వ తారీకు మధ్యాహ్నం గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఏర్పాటు జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్ ఐఏఎస్ చిరంజీవిలు , డా, విశారదన్ మహరాజ్ హాజరవుతున్నారు . కనుక ఈ జిల్లాలో దళిత బహుజన కుల సంఘాలు హాజరై ఈ సదస్సును జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు . ఈ కార్యక్రమంలో పొడకండి రాంబాబు, ముత్యాలరావు, నరేష్ , నాగమణి , పి ఆర్ దేవి తదిరులు పాల్గొన్నారు .

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం... సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు



**ఖమ్మం నవంబర్ 29, భారత జ్యోతి :** ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు పేర్కొన్నారు. ఖమ్మం లోని అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సర్వజ్ఞ పాఠశాల లో శనివారం ' ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు– నివారణ చర్యలు అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పోటీలో 8వ తరగతి విద్యార్థులు శ్రీనాధ్, భగవత్, జాస్మిత శ్రీ, 9వ తరగతి విద్యార్థులు ధన్య శ్రేణిత, ఆదిత్య విజేతలుగా నిలిచారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేందర్ కుమార్ అభినందించారు. విజేతలకు జనవరిలో జరిగే వార్షికోత్సవ సభలో ఘనంగా సన్మానించనున్నట్లు అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. పాఠశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, పవిత్ర, తెలుగు ఉపాధ్యాయులు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు .

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం నవంబర్ 29: భారత జ్యోతి :** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ ఐ బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

## అభయ్ ఆంజనేయస్వామి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం



**వనస్థలిపురం నవంబర్ 29 భారత జ్యోతి :** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ గ్రామంలో గల త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం అభయ ఆంజనేయస్వామి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాము లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వాములకు అన్నదాత జటేలా వెంకటేష్ స్వర్ణలత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రొత్త శ్రీధర్ గౌడ్ మాజీఅలయ చైర్మన్. నీలా రాజు గౌడ్ జి. దాస్ గౌడ్. మల్లేష్ యాదవ్ జగన్ గౌడ్ గురు స్వామి సైదులు, శివ, కొత్త వర్షిత్ గౌడ్ సుఖేష్ చారి, రవి, విష్ణు పలువురు స్వాములు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### ::: ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరిక



ఎల్బీనగర్ నవంబర్ 29 భారత జ్యోతి : హైదరాబాద్ నగరంలోని రోడ్లపై వాహనదారులు నిర్లక్ష్యంగా నడుచుకోవడం వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగల్ ఎక్స్ రోడ్ నందు ట్రాఫిక్ నియంత్రణ, వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి కృష్ణయ్య మాట్లాడుతూ వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు. రోజు రోజు నగర రోడ్లపై వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. కానీ కొంతమంది వాహనదారులు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా దూసుకెళ్లడం వంటి చర్యలతో తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తున్నారు. ఇది అసహించదగ్గ విషయం అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్ర నేరమని, మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కూడా చట్టపరమైన శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇక సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. "తెలియని వ్యక్తులు ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపి బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు అడుగుతారు. వారు చెప్పిన మాటలు నమ్మి సమాచారం ఇవ్వకూడదు. అలాంటి మోసాలు ఆర్థిక దోపిడీలకు దారితీస్తాయని తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా గంజాయి క్రమ విక్రయాలు జరుగుతున్నాయని, యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి బానిసలై తమ జీవితాలను చీకటిలోకి నెట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఏ ప్రదేశాలకు వెళ్తున్నారు అనే విషయాలను గమనించాలి అని ఆయన సూచించారు. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీ పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ కృష్ణయ్య హామీ ఇచ్చారు. రోడ్లపై నిబంధనలు పాటించండి. హెల్మెట్ ధరించండి. సిగ్నల్స్ వద్ద ఆగండి. మీరే కాదు, మీ కుటుంబం కూడా మీ కోసం ఎదురు చూస్తోంది. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి.. త్వరలో సంఘాలతో భేటి

### సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి హామీ



**హైదరాబాద్ నవంబర్ 29 భారత జ్యోతి :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ ,రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం శనివారం అందజేశారు. హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు బి. .రాజశేఖర్, పి రాధిక, గుడిగ రఘు, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ స్కీం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇండ్లస్థలాల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని జర్నలిస్ట్ నాయకులు మంత్రిని కోరారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా.రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి పొంగులేటి...త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ లను కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.

# బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ::: చింతల సురేందర్ యాదవ్



ఎల్బీనగర్ నవంబర్ 29 భారత జ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా అధికం ఉన్నప్పటికీ, వారి రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నిజమైన చర్యలు తీసుకోలేదని రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు చింతల సురేందర్ యాదవ్ విమర్శించారు . 2023 శాసనసభ ఎన్నికల ముందు జరిగిన కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ, బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఆ హామీని నమ్మిన బీసీలు కాంగ్రెస్‌ను విశ్వసించి అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తుచేశారు.కానీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా రిజర్వేషన్ పెంపుపై ఎటువంటి ముందడుగు వేయకపోవడం, వాగ్దానాలను పూర్తిగా విస్మరించడం ద్రోహానికి తక్కువకాదన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో, న్యాయస్థానం ముందు జీవో నిలవలేదని అన్నారు. ఎల్.బి.నగర్ అసెంబ్లీ ఇంచార్జి సామ రంగారెడ్డి మాట్లాడుతూ బీసీ సమాజం ఎదుగుదలకు రిజర్వేషన్లు అత్యంత కీలకమని 42% రిజర్వేషన్ ఉంటే వేలాది బీసీ కుటుంబాల భవిష్యత్తు మార్గం సుగమం అయ్యేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్రాన్ని గానీ, మండలాలను గానీ యూనిట్‌గా తీసుకున్నా బీసీలకు 14% కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఎందుకు రాలేదు? అనే ప్రశ్నకు ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా రిజర్వేషన్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైన హక్కుగా ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను విభజించి మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. బీసీ సంఘాలు జేఏసీ పేరిట గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజాస్వామ్యంలోఅవమానకరమని వ్యాఖ్యానించారు. బీసీ నాయకులు ఉప్పల్%–%ఎల్.బి నగర్ ప్రధాన రహదారిని రాస్తారోకో చేపట్టడానికి ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకుని అడ్డుకున్నారు. అయినప్పటికీ బీసీ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, భవిష్యత్తులో మరింత తీవ్రమైన ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని నాయకులు ప్రకటించారు. బీసీ హక్కుల కోసం బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరంతర పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి తగిన గుణపాఠం చెప్తారని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు గీతా రెడ్డి, నూతి శ్రీనివాస్ రావు, సుందర్ నారాయణ, పంగా శ్యామ్, రాజేష్, మల్లేష్ గౌడ్, కవితా రెడ్డి, నూకల పద్మారెడ్డి కేశిరెడ్డి పద్మ రెడ్డి, గీతా రెడ్డి, వినోద్ యాదవ్, రావుల శ్రీనివాస్ గౌడ్, సంతోష్, నరేష్ యాదవ్, రాము గౌడ్, శివకుమార్, మనోజ్ కుమార్, రాఘవ చారి తదితర బీజేపీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో మరో 11 మంది పాత్ర

### కేసు విచారణను వేగవంతం చేసిన సిట్ అధికారులు

### తొలుత 15 మందిని, తర్వాత మరో 9 మందిని..


### తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేర్చిన సిట్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కు కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసు విచారణను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేర్చింది. ఈ మేరకు నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రభుత్వం సిట్ కు అప్పగించిన విషయం విదితమే.ఈ కేసులో తొలుత 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసులో మొత్తం 35 మందిపై కేసు నమోదు చేసి, పది మందిని అరెస్టు చేసింది. నిందితుల్లో ఏడుగురు టీటీడీ ఉద్యోగులు ఉండడం గమనార్హం. 2019–2024 మధ్య టీటీడీ కొనుగోలు విభాగంలో పనిచేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను ఈ కేసులో చేర్చింది. సిట్ నిందితుల జాబితాలో గతంలో టీటీడీలో జీఎంగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల మాజీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



**హయత్ నగర్ లో అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు**

## నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణగౌడ్ ప్రమాణ స్వీకారం



**ఖమ్మం, నవంబర్ 29, భారత జ్యోతి :** డిసెంబర్ 1 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కి నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించిన విషయము అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండలం లక్ష్మీపురానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించగా ది 01- 12- 2025 న మధ్యాహ్నం 03.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొనెదరు వీరితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పాల్గొనెదరు. జిల్లా కాంగ్రెస్ నాయకులు , జిల్లా లోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటి చైర్మన్ లు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా: మణీష్ శర్మ

**హైదరాబాద్ నవంబర్ 29 భారతజ్యోతి :** యువజన కాంగ్రెస్ బలోపితానికి కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్చార్జి మనీష్ శర్మ అన్నారు శనివారం ఇందిరా భవన్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనీష్ శర్మ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నిక లలో సంఘటితంగా కలిసి పనిచేసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యతపై యువజన నాయకుల పై ఉందని హాయ్ రా అన్నారు. అనంతరం జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో వైట్ టీ షర్ట్ క్లబ్ లను నిర్వహించి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ బిజెపి ఈ.సీ కలిసి చేస్తున్న ఓటు చోరిని ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం విత్ ఐవైసి యాప్,పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ కో ఇంచార్జ్ లు రోష్ని జైస్వాల్ ,భవ్య యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### ::: కలెక్టర్ ఇలా త్రిపాటి



**నల్లగొండ టౌన్ భారత జ్యోతి :** జిల్లాలో ప్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. హెడ్మాస్టర్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్ ,బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవలని సూచించారు.స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువపత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని పేర్కొన్నారు.

# సెన్సెక్స్ @ 1,00,000!

### వచ్చే ఏడాది జూన్‌కల్లా చేరుకోవచ్చంటున్న మోర్గాన్ స్టాన్లీ



ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలకు ఇక తెరపడినట్టేనని అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజ సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంటున్నది. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది జూన్‌కల్లా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ లక్ష పాయింట్ల మార్కును చేరగలదన్న విశ్వాసాన్నీ వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ప్రస్తుతం 83,459.15 పాయింట్ల వద్ద ఉన్న సెన్సెక్స్.. మరో 8 నెలల్లో 16,500 పాయింట్లకుపైగా పుంజుకోగలదని మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్ 26న సెన్సెక్స్ ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పింది. మునుపెన్నడూ లేనివిధంగా 85,836.12 పాయింట్లకు చేరింది. అయితే ఆ తర్వాత తీవ్ర ఒడిదొడుకుల నడుమ ఏడాది గడిచిపోయినా మళ్లీ ఆ మార్కును మాత్రం సూచీ తాకలేకపోయింది. ఈ నేపథ్యంలో మోర్గాన్ స్టాన్లీ అంచనాలు మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి.

**ఈ షేర్లకు గిరాకీ**

మారుతీ సుజుకీ, ట్రెంట్, టైటాన్ కంపెనీ, వరుణ్ బేవరేజెస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్, కోఫోర్జ్ షేర్లు మోర్గాన్ స్టాన్లీ టాప్-10 ఇండియన్ ఓవర్‌వెయిట్ షేర్లలో ఉన్నాయి. ఈ షేర్లకు ముమ్ముందు మదుపరుల నుంచి మంచి కొనుగోళ్ల మద్దతు లభించవచ్చని మోర్గాన్ పేర్కొన్నది. ఇక ద్రవ్యోల్బణం అదుపులోనే ఉండటం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గించడం, నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)కి కూడా కోతలు పెట్టడం, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను కేంద్ర ప్రభుత్వం మరింత సరళతరం చేయడం వంటివి మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేస్తాయని మోర్గాన్ స్టాన్లీ భారతీయ ఈక్విటీ ప్రధాన వ్యూహకర్త, ఎండీ రిధమ్ దేశాయ్ అంటున్నారు. అలాగే అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే.. ఇక్కడి స్టాక్ మార్కెట్లకు పెద్ద ఎత్తున ఉత్సాహం లభించగలదని అభిప్రాయపడ్డారు.

**రిస్క్ లేకపోలేదు**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరగడం వంటివి భారత జీడీపీ, స్టాక్ మార్కెట్లకు ఇబ్బందికర పరిస్థితులను తెచ్చిపెట్టే వీలుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. అయితే రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ రెపోరేటును ఇంకా తగ్గిస్తే, భారత్‌పై అమెరికా సుంకాలు తగ్గుముఖం పడితే.. పరిస్థితులు మెరుగయ్యే వీలుందన్నది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం ఒకింత కలవరపాటు అంశమేనని పేర్కొన్నది. ఎఫ్‌పీఐల నుంచి పెట్టుబడులు వస్తే సూచీలు పెద్ద ఎత్తున పరుగులు పెట్టడం ఖాయమన్నది.

# హైదరాబాద్, బెంగళూర్లదే హవా

### ప్రతీ 10 జీసీసీల్లో 7 సెంటర్లకు ఇక్కడే నాయకత్వం
### ఇండియా జీసీసీ-ఐటీ టాలెంట్ ట్రెండ్స్ 2025 నివేదిక



ముంబై : గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అడ్డాగా హైదరాబాద్, బెంగళూర్ల హవా కొనసాగుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రతీ 10 జీసీసీల్లో 7 సెంటర్ల నాయకత్వం ఈ రెండు నగరాల ఆధారంగానే పనిచేస్తున్నది మరి. ఈ మేరకు బుధవారం క్వెస్ కార్ప్స్ 'ఇండియాస్ జీసీసీ-ఐటీ టాలెంట్ ట్రెండ్స్ 2025: న్యూ ఎంట్రెంట్స్ షేపింగ్ ఇండియాస్ క్యాపబిలిటీ ఎవల్యూషన్' పేరిట విడుదలైన నివేదిక తెలియజేసింది. నాయకత్వం దృష్టి ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరు వ్యాప్తంగానే ఉంటున్నదని స్పష్టం చేసింది. సంస్థాగతంగా కొత్త ఉద్యోగులు, సేవలు, సైప్లైల కోసం గత ఏడాదితో పోల్చితే 42 శాతం ఎక్కువగా అభ్యర్థనలు ఈసారి హైదరాబాద్ నుంచి పెరిగినట్టు ఈ నివేదిక తెలిపింది. 6-8 శాతం పోటీతత్వ ప్రీమియం ఇక్కడ ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. నిజానికి దేశవ్యాప్తంగా జీసీసీలను ఆకట్టుకుంటున్న నగరాల్లో హైదరాబాద్‌తోపాటు బెంగళూరు ముందు వరుసలో ఉంటున్నాయని ఎప్పట్నుంచే అనేక సర్వేలు చెప్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజా సర్వే అందుకు మరోసారి అద్దం పట్టింది. ఇదిలావుంటే బెంగళూరు ప్రతిభావంతులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్ సగటును మించి ఇక్కడి వ్యయ సూచీ 8-10 శాతం పలుకుతున్నది. చెన్నై కూడా ఫైనాన్స్, రిస్క్, కంట్రోల్-ఓరియెంటెడ్ వర్క్ కోసం జీసీసీలకు ఓ చక్కని ఎంపికగా ఎదుగుతుండటం గమనార్హం. ఈ కోణంలో దాదాపు 94 శాతం రిటెన్షన్ లెవల్స్‌ను చెన్నై సొంతం చేసుకున్నది. దేశంలోని ప్రథమ శ్రేణి నగరాల్లో ఇదే అత్యధికం. అనలిటిక్స్, క్వాలిటీ అస్యూరెన్స్‌ల్లో పుణె బలపడుతుండగా.. ద్వితీయ శ్రేణి నగరాల్లో కొచ్చి, కోయంబత్తూర్, అహ్మదాబాద్, ఇండోర్ ముందు వరుసలో ఉన్నాయి. ఇదిలావుంటే 'ఇండియా న్యూ జీసీసీ టాలెంట్ ట్రెండ్స్ 2025: ఫ్రం కెపాసిటీ టు క్యాపబిలిటీ' ఆధారంగా మరో రిసెర్చ్ రిపోర్టును కూడా క్వెస్ కార్ప్స్ విడుదల చేసింది. ఇందులో టెక్నాలజీ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం కొరత కనిపిస్తున్నట్టు తేలింది.




## ఎన్‌సీఎల్ఏటీలో వాట్సప్‌కి పాక్షిక ఊరట

న్యూఢిల్లీ: నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు పాక్షిక ఊరట లభించింది. అడ్వర్టైజింగ్ అవసరాల కోసం మాతృ సంస్థ మెటా ప్లాట్‌ఫాంనకు అయిదేళ్ల పాటు డేటా పంచుకోరాదంటూ సీసీఐ ఇచ్చిన ఆదేశాలను ఎన్‌సీఎల్ఏటీ పక్కన పెట్టింది. అయితే, కంపెనీపై విధించిన రూ. 213 కోట్ల పెనాల్టీని సమర్థించింది. వైదొలిగేందుకు సరైన ఆప్షన్ ఇవ్వకుండా వాట్సాప్‌ను వాడాలంటే విస్తృతమైన డేటాను చేసుకోవాల్సి ఉంటుందంటూ యూజర్లపై ఒత్తిడి తేవడం సరి కాదని ఎన్‌సీఎల్ఏటీ వివరించింది. ఎన్‌సీఎల్ఏటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వాట్సప్ మాతృ సంస్థ మెటా తెలిపింది. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీ అప్‌డేట్ వల్ల ప్రజల వ్యక్తిగత మెసేజీల గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొంది.

## జనవరి 1 నుంచి ఆ పాన్ కార్డులు చెల్లవు..!



ఆధార్‌తో లింక్ చేసుకోని పాన్ కార్డులు వచ్చే జనవరి 1 నుంచి చెల్లుబాటు కావు. అంటే తమ ఆధార్‌తో పాన్ కార్డులు లింక్ చేసుకోనివారు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయలేరు. ట్యాక్స్ రిఫండ్‌ను అందుకోలేరు. అలాగే ఇతర బ్యాంకింగ్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లోనూ ఇబ్బందులు తప్పవు. ఆధార్, పాన్ కార్డులు.. రెండూ దేశంలో అత్యంత ముఖ్యమైన ధ్రువ పత్రాలు. ఒకటి దేశ పౌరుడిగా విశిష్ట గుర్తింపును తెలియజేసేదైతే మరొకటి ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత కీలకమైన డాక్యుమెంట్. పన్ను ఎగవేతలను అక్రమాలను అరికట్టడానికి ఆధార్, పాన్ కార్డులను లింక్ చేసుకోవాలని ప్రభుత్వం ఎప్పుడో నిబంధన తెచ్చింది. దీనికి గడువును మాత్రం ఎప్పటికప్పుడు పెంచుతూ వస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) 2024 అక్టోబర్ 1వ తేదీకి ముందు జారీ చేసిన పాన్ కార్డులను 2025 డిసెంబర్ 31వ తేదీ లోపు తప్పనిసరిగా ఆధార్‌తో లింక్ చేసుకోవాలని గడువు విధించింది. ఆ లోపు లింకింగ్ పూర్తి కాకపోతే అలాంటి పాన్‌కార్డులు చెల్లుబాటు కావని సీబీడీటీ గతంలో వెల్లడించింది. ఇప్పుడా గడువు సమీపిస్తోంది. ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయనివారు వెంటనే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.




# ఆర్‌బీఎల్ బ్యాంక్ ఓపెన్ ఆఫర్ @ రూ. 280

### పబ్లిక్ నుంచి 26 శాతం వాటా కొనుగోలు
### ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ రెడీ.. డిసెంబర్ 12 నుంచి షురూ

న్యూఢిల్లీ: సాధారణ వాటాదారుల(పబ్లిక్) నుంచి ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ 26 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ప్రైవేట్ రంగ సంస్థ ఆర్‌బీఎల్ బ్యాంక్ తాజాగా పేర్కొంది. ఇందుకు ఓపెన్ ఆఫర్ డిసెంబర్ 12న ప్రారంభమై 26న ముగియనున్నట్లు వెల్లడించింది. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మార్గదర్శకాల ప్రకారం షేరుకి రూ. 280 ధరలో 26 శాతం వాటాకు సమానమైన 41,55,86,443 షేర్ల కొనుగోలుకి ఎమిరేట్స్ ఎన్‌బీడీ ఆఫర్ చేపట్టనున్నట్లు తెలియజేసింది. గత నెలలో ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 60 శాతం వాటా సొంతం చేసుకునే ప్రణాళికల్లో ఉన్నట్లు యూఏఈ బ్యాంకింగ్ దిగ్గజం ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు రూ. 26,853 కోట్లు వెచ్చించనుంది. విలువరీత్యా ఇది దేశీ ఫైనాన్షియల్ రంగంలో అతిపెద్ద డీల్‌కాగా.. అత్యంత భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగానూ నిలవనుంది. ఇటీవల జపనీస్ దిగ్గజం ఎస్ఎంబీసీ మరో దేశీ ప్రైవేట్ రంగ సంస్థ యస్ బ్యాంక్‌లో 24.9 శాతం వాటా కొనుగోలు చేసిన నేపథ్యంలో ఎమిరేట్స్ డీల్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. యస్ బ్యాంక్ వాటాకు ఎస్ఎంబీసీ రూ. 16,333 కోట్లు ఇన్వెస్ట్ చేసిన విషయం విదితమే.




## 25నుంచి పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్

హైదరాబాద్ : దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌ను ఈనెల 25 నుంచి 28 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించనున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) తెలిపింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బయాస్ మాట్లాడుతూ%ొ%వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తు కోసం 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోను వన్ నేషన్ వన్ ఎక్స్‌పో అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోలో 1,500కి పైగా ప్రతినిధులు, వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారని చెప్పారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం, బ్రాయిలర్ మాంసం ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ.. పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు పౌల్ట్రీ పరిశ్రమ కీలకంగా మారిందని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కార్యదర్శి భాస్కర్‌రావు, ప్రతినిధులు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నెక్ అడ్వైజర్ బాలరాజ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఏపీలకు చెందిన పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

AUROBINDO PHARMA FOUNDATION

## అరబిందో ఫార్మా లాభం 848 కోట్లు


హైదరాబాద్ : ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన అరబిందో ఫార్మా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.848 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అమెరికా, యూరప్ మార్కెట్లో అమ్మకాలు భారీగా పుంజుకోవడం వల్లనే నికర లాభంలో 4 శాతం వృద్ధి సాధ్యమైందని కంపెనీ వైస్-చైర్మన్, ఎండీ కే నిత్యానంద రెడ్డి తెలిపారు. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.7,796 కోట్ల నుంచి రూ.8,286 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించారు. అమెరికా మార్కెట్లో కంపెనీ విక్రయాలు 3 శాతం ఎగబాకి రూ.3,638 కోట్లకు చేరుకోగా, యూరప్‌లో అమ్మకాలు 18 శాతం ఎగబాకి రూ.2,480 కోట్లుగా నమోదయ్యాయి. అలాగే భారత్‌లో నిలకడైన వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, రెండో త్రైమాసికంలో రూ.882 కోట్ల అమ్మకాలు జరిపినట్టు చెప్పారు.



## అప్పు చేసేది ఎదిగేందుకే..

### రుణాలను తెలివిగా వాడుకుంటున్న భారతీయ యువత: ఓ తాజా సర్వే

ముంబై : తమ రుణ పరపతిని భారతీయ యువత బాధ్యతాయుతంగా వాడుకుంటున్నట్టు ఓ తాజా సర్వేలో తేలింది. నైపుణ్యాభివృద్ధి, కెరియర్ ఉన్నతి, ఆంత్రప్రెన్యూర్ లక్ష్యాల సాధన వంటి వాటికి నేటి తరం.. రుణాలను పెట్టుబడిగా వినియోగించుకుంటున్నట్టు డిజిటల్ లెండింగ్ వేదిక 'ఎంపాకెట్' తెలియజేసింది. సర్వేలో పాల్గొన్నవారిలో 63 శాతం మంది తమ ఆర్థిక శ్రేయస్సుకు రుణాలు కలిసొచ్చాయని చెప్పారు.దాదాపు 40 శాతం మంది ప్రొఫెషనల్‌గా ఎదిగేందుకు, జీవనశైలి మెరుగుపడేందుకు, ఉన్నత విద్యను అభ్యసించడానికి రుణాలు దోహదం చేశాయన్నారు. ఇక ఆరోగ్య సంరక్షణకు, అత్యవసరాలకూ రుణాలపై ఆధారపడాల్సి వస్తున్నదని మరికొందరు పేర్కొన్నారు. మొత్తంగా స్వయం సమృద్ధికి, దీర్ఘకాలిక వృద్ధికి రుణ పరపతిని వాడారని సర్వే తేల్చింది. ఈ సర్వేలో 3 వేలమందికిపైగా యువత పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎదుగుదలకు రుణాలను సాధనంగా మార్చుకుంటున్న యువత అభినందనీయులని ఎంపాకెట్ వ్యవస్థాపక సీఈవో గౌరవ్ జలాన్ ప్రశంసించారు.




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.




# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.


# జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు.




# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముద్దు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు.




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు సంబంధించిన షూట్ మొత్తం పూర్తయింది.